

గోనెగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న మండలఅధికారులు



ఏనుగుబాలలో విద్యార్థులకు అవగాహన



రాగిమాన్‌దొడ్డి ర్యాలీలో పాల్గొన్న మహిళలు..

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

◆ ప్రజల్లో అవగాహన పెంచాలి ◆ దోమలు నివారిస్తే రోగాలు దూరం ◆ స్వచ్ఛభారత్ ఎండీ మురళీధర్‌రెడ్డి

**ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే :** దోమలతో వ్యాధులు ప్రబలుతున్నాయని, వీటిని నివారించాలంటే ప్రజల్లో అవగాహన అవసరమని స్వచ్ఛభారత్ ఎండీ మురళీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. దోమలపై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మిగనూరు పురపాలక సంఘంలో ర్యాలీ చేపట్టారు. దీనికి ఎండీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు పెరుగుతాయన్నారు. ప్రధానంగా జనవాసాల మధ్య ఖాళీ స్థలాల్లో, మురుగు నీటి కుంటలు, పరిసరాల అపరిశుభ్రతతో ప్రజలు అంటు వ్యాధులకు గురై ప్రమాదం ఉందన్నారు. చుట్టూ శుభ్రతగా ఉంచుకోవాలని సూచించారు. మన రాష్ట్రంలో దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని చేపట్టి వాటి నివారణకు ప్రతి నియోజకవర్గంలో శుభ్రత కోసం చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు కొండయ్యచౌదరి, పురపాలక కమిషనర్ సంపత్‌కుమార్, డీఈ రవిప్రకాష్, ఏఈ ఆదినారాయణరెడ్డి, తెదేపా, వైకాపా కౌన్సిలర్లు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో ర్యాలీ ప్రారంభిస్తున్న స్వచ్ఛ భారత్ ఎండీ మురళీధర్‌రెడ్డి

◆ దోమలపై దండయాత్ర కార్యక్రమంలో భాగంలో శనివారం రాగిమాన్‌దొడ్డిలో మహిళలు, ఉపాధ్యాయులు ర్యాలీ చేపట్టారు.

◆ లక్ష్మీపేట వేణు విద్యాలయంలో దోమలపై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. కరస్పాండెంట్ ఉరుకుందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మెలకువలు పాటించండి

**గోనెగండ్ల, న్యూస్‌టుడే :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య మెలకువలతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ నాగరాజు, వైద్యాధికారి రామకోటేశ్వరి తెలిపారు. దోమలపై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునయ్య, మండల విద్యాధికారి వినోద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

◆ **దైవందిన్నె (ఎమ్మిగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల వ్యాప్తిని నివారించవచ్చనిప్రత్యేకాధికారిణి శశిదేవి, ఎంపీడీఓ రమణమూర్తి, వైద్యాధికారిణి నిర్మల అన్నారు. దోమలపై దండయాత్రలో భాగంగా శనివారం మండలంలోని దైవందిన్నె, ఏనుగుబాలలో ఆమె పర్యటించారు. పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూదోమల వ్యాప్తితో మలేరియా, డెంగీ, గన్యా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు విష జ్వరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ గోపాల్, పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

◆ **నందవరం, న్యూస్‌టుడే :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షురాలు పుష్పావతి అన్నారు. నందవరంలో శనివారం నిర్వహించిన దోమలపై దండయాత్ర ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని నదికైరవాడి, కనకవీడు, హాలహర్వి తదితర గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీనిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఈశ్వర్, ఎంపీడీఓ వేణుగోపాల్ నాయుడు, తహసీల్దారు ఉసేన్ సాబ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



దైవందిన్నె ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ, వైద్యాధికారిణి



ముగుతిపేటలో ర్యాలీ చేస్తున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



ఎమ్మిగనూరు పట్టణంలో భారీ ర్యాలీ ..




నందవరంలో ర్యాలీలో పాల్గొన్న జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ పుష్పావతి, తదితరులు